# ★ దేవత ★

రత్నా మహీధర్

'అయ్యొ బాబోయ్ కోడి కూసేసింది అప్పుడే టైమెంత అయిందో ఏమో' అంటూ గబగబా లేచింది లచ్చి. రేపు మంగళవారం కోడలు, అమ్మలు, నోము నోచుకుంటారు పెందరాళే వచ్చి ఓలంట్లు పొయ్యాలి' అని పెద్దమ్మగారు చెప్పినమాటలు చెవిని మోగినట్లయింది లచ్చిమికి. పక్కలో ఉన్న కొడుకుని నాయనమ్మ పక్కలో పడుకో పెట్టి గుడ్డ కప్పి గుడిసె బయటికి వచ్చింది. ఇంకా నక్షత్రాలు మెరిసిపోతూనే ఉన్నాయి. సాయంత్రం వర్షం పడటంవల్ల రోడ్డంతా బురద బురదగా ఉంది. చలిగాలి ఉండి ఉండి వీస్తోంది.

'ఎదురుగుడిసె అప్పి అప్పుడే వెళ్ళిపోయిందేమిటి చెప్మా' అనుకుంటూ 'అప్పీ-అప్పక్కా' పిలిచింది. 'ఓయే- అప్పుడే లేచావే లచ్చీ ఇప్పుడేగా తొంగున్నా' అప్పి జవాబు ఇవ్వకుంది లచ్చి. అప్పి యాసగానే మాట్లాడుతుంది. లచ్చి మాత్రం ఈ అమ్మగారింటి కొచ్చిన నాటినుంచి అచ్చు వాళ్ళలాగే మాట్లాడ్డం నేర్చుకుంది. శుభ్రంగా ఉండటంకూడా అలవాటు చేసుకుంది. లచ్చి పేరు మహాలక్ష్మి అంతా మాలచ్చి లేక లచ్చి అని పిలుస్తారు. లచ్చికి తల్లి దండ్రి లేరు. నాయనమ్మ ఉంది. ఆమె రంగడితో లచ్చి పెళ్ళి చేసింది. రంగడు మొన్ననే మిలటరీనుంచి వచ్చాడు. మొన్న లాగుంది కానీ అప్పుడే రంగడొచ్చి ఏణ్ణర్థమయింది వాడికింకా ఎక్కడా పని దొరక లేదు లచ్చే పోషిస్తున్నది.

గబగబా వెళ్ళి తలుపు తట్టింది లచ్చి ఎంత సేపు తట్టినా ఎవ్వరూ తలుపు తియ్యలేదు. 'ఆదేం పాడునిద్దరలో' విసుక్కుంది లచ్చి. ఇంతలో పెద్దకోడలు రాధమ్మ వచ్చి తలుపు తీసి ఆదేమిటే మరీ కొంప మునిగినట్టు మూడున్నరకి వచ్చావు' అంటూ మళ్ళా మేడెక్కి వెళ్ళిపోయింది.

లచ్చి గబగబా పెరడంతా ఊడ్చేసి నీళ్ళ పొయ్యి రాజేసింది. సాయంత్రం వర్షానికి తడిసిన కర్రలు ఒకంతకి మండటంలేదు. కళ్లాపిజల్లి ముంగిటికి నీళ్లుతోడి నీళ్లగుండ పొయ్యిమీద పెట్టేసరికి గదమ్మలేచి గిన్నెలన్నీ వేసి పలుదోం పుల్ల తెచ్చుకొని నూతి పళ్ళెంవద్ద కూచుంది గిన్నెలు తోమేసరికి లచ్చి గుండెలు కొట్టుకున్నాయి 'పాపం ఆ మహా జన్మ ఎప్పుడైనా చూసేను. తాగి తందనాలాడి రాత్రెప్పుడో వస్తాడు. ఇంట్లో అంతా అయ్యమ్మను సులకనగానే చూస్తారు. అయితే నేం, మా మంచిల్లి' ఆలోచిస్తూనే పనులు చకచకా చేస్తోంది.

'లచ్చీ నీ కొడుక్కి జ్వరం తగ్గిందే' రాధమ్మ ప్రశ్నకు లచ్చి

'తగ్గిందండి' అంది. అంతలో 'ఏంమ్మోయ్ వదినా లచ్చితో మంతనాలు' అంటూ తానే వచ్చింది. చిన్నమ్మాయి. లచ్చి దృష్టిలో ఆ పిల్ల చుప్పనాతి. ఇంట్లో వదినలిద్దరినీ ఏదో అంటూ కాల్చుకు తిండమే ఆ పిల్ల కలవాటు పనికూడా మాలిమినుకొను మరు పని చేసుకుంటు లచ్చి.

'ఏమే లచ్చీ మీ రంగడికి పని దొరికిందే' నిండావున్న కుండీ నీళ్లలో చేతులుపెట్టి కెలుకుతూ అడిగింది చిన్నమ్మాయి.

'ఆ నీళ్ళు కెలక్కండమ్మాయిగారు. అమ్మగారు కేకలేస్తారు' విసుక్కుంది లచ్చి.

'ఏడ్చావ్' పమిట విసురుకుంటూ వెళ్ళిపోయింది.

'ఈ అమ్మాయిగారికి ఏ వాడు బుద్ధి కుదురుస్తాడో' సణుక్కుంది.

పనయేసరికి అంట్లుతోమి, యిల్లుతుడిచి తలంట్లుపోసి అలసిపోయింది లచ్చి.

'అమ్మగారూ యింత కాఫీ యిప్పించండి' అంటూ అరవసాగింది.

'ఏమిటే గోల సనితెమలనివ్వవు. ఇవాళ మంగళవారంనోము. కాఫీఎక్కడిదీ' పెద్దమ్మగారు పట్టుచీర కట్టుకొని భోరన్‌విటా తాగుతూ కేకేసింది. ఇంట్లో అంతా టిఫిన్లు తిని రెండోసారి కాఫీలుకూడా తాగేరన్న సంగతి లచ్చికీ బాగా తెలుసు. కారణం ఫలహారాల ప్లేట్లు కాఫీగ్లాసులు అప్పుడేవేసి వెళ్ళింది వంటావిడ సుభద్రమ్మ.

'ఛీ వీళ్ళెప్పుడూ యింతే వాళ్లంతా తాగి నాకో చుక్కపొయ్యటాని కిడవుతారు' విసుక్కుంటూ బాత్‌రూమ్ కడగడానికి వెళ్ళింది లచ్చి. ఒక్కగెంతులో లచ్చిని ఢీకొని కంగారు పడతూ పారిపోయింది చిన్నమ్మాయి.

ఇదేమిటి? ఈ అమ్మాయి కిక్కడేం పనబ్బా అయినా నన్ను చూచి అంత కంగారెందుకు' సందేహిస్తున్న లచ్చి కణతకు బలంగా తగిలిన కాగితపుఉండ కిందపడింది. ఇదేమి టబ్బా అంటూ తీసి చూసింది. ఏమిటో రాసిఉన్నట్టు తెలిసింది. కొంగుకు ముడేసుకొని నీళ్ళకుండమీద కాలేసి అవతలవైపు చూచేసరికి గుండె గుభేల్ మంది పక్కయింట్లో అద్దెకున్న క్రిస్టియన్ కుర్రాడు జాన్ యిటే చూస్తున్నాడు

'అమ్మో ఎంతపని. చిన్నమ్మాయిగారు చేస్తున్న పనియిదా వాళ్ళమ్మగారికి చెప్పాలి' అంటూ కిందకుదిగిన లచ్చి పెద్దబ్బాయిగారి కేకతో అన్నీ మర్చిపోయి పరుగుదీసింది. 'వేన్నీళ్ళ గ్లాసుడు కావాలి వేగం లచ్చీ' అబ్బాయిగారి ఆర్డరువిని మళ్లీ పెరట్లోకి పరుగు దీసి గ్లాసుతో తీసికెళ్ళి యిచ్చింది. వీటన్నిటితోటీ అలసిపోయిన లచ్చి 'నే పోతానండీ' అంటూ వెళ్ళిపోయింది. 'ఓసేవ్ వెళ్లిపోకే యివికాస్త గుచ్చి దండేయిచ్చిపో' అంటూ కొత్తకోడలుగారు బుట్టెడు చామంతులు ముందుపోసి వెళ్ళిపోయింది.

ఏడుపొచ్చింది లచ్చికి తనకొడుకెంతలా ఏడుస్తున్నాడో పొద్దుటెప్పుడు వదలేసివచ్చింది.

(తరువాయి 17 వ పేజి)

## ★ దేవత ★

(19 వ పేజీ తరువాయి)

అసలే నాయనమ్మ ముసల్ది. అయేనా ఉంది కాబట్టి సరిపోయింది అవీ గుటుక్కుమంటే తన గతేంగాను. కడుపులో కరకర మంటూంది. రోజూ యిచ్చే కాఫీనీళ్ళు కూడా పొయ్యలేదు. పెద్దమ్మగారు పూజ పేరుపెట్టి. ఈబాధలు చాలక లచ్చివేలుకి సూదిగుచ్చుకొని నెత్తురొచ్చింది. కళ్ళలోంచి నీళ్ళు జలపాతంలా కురిసాయి లచ్చికి.

♦ ♦ ♦

నడినెత్తిన సూర్యుడు మాడుస్తున్నాడు శ్రావణమాసం అయినా ఎండతీక్షణం తగ్గ లేదు. 'సాయంత్రం వానొస్తుంది కామాలు' అనుకుంటూ ఊరుక్కుంటూ వచ్చిందిలచ్చి.

'ఏమేలచ్చీ నీకు యిల్లూ వాకిలి వద్దా. బుల్లోడు ఏడిసి ఏడిసి తొంగున్నాడు కూడు దినటానికూడా వస్తావోరావో'అనుకొన్నా' సణుగుతున్న ముసల్దాని మాటలు వినలేదు, గబగబా బిందెలో నీళ్ళుపోసుకొని తలచిక్కు తీసుకొని పిల్లాడిని తీసుకొంది. వాడు నిశ్చింతగా నిద్రపోతున్నాడు.

రాత్రి అన్నంవుంటే తిని గిన్నెలు కడుగు తూనిక రంగడిమాట వినిపించింది, 'లచ్చీ నాకు పనిదొరికేటట్టేవుంది.' అంటూ వచ్చిన వాడిదృష్టి లచ్చి ప్రొద్దుట యిప్పి దండేంమీద వేసిన చీరకొంగున ఉన్న ముడిమీదికి పోయింది. 'ఏటే అది' అంటూ యిప్పి కాగితపు ఉండ తీశాడు.

లచ్చి ఒళ్ళు ఝల్లుమంది. మావచూసి అందరికీ సెప్పెయ్యడుగదా భయపడుతూనే వుంది.

కాయితం కష్టపడి కూడపలికి చదివిన రంగడు 'లచ్చీ ఎవడే ఈ జాన్‌గాడూ ఎక్కడి దొరికిందీ కాయితం' అన్నాడు.

పొమ్మయ్య అందులో అమ్మాయిగారి పేరు లేదు అంతేచాలు. అనుకొంటూ 'రోడ్డుమీద మావా దొరికింది. ఎటో నువ్వు సదువుతావని తెచ్చా' అంది వాడునవ్వుతూ బయటికి విసిరేసాడది· లచ్చి నెమ్మదిగా అది తెచ్చి చూరులో దాచింది ఎందుకేనా మంచిదని.

♦ ♦ ♦

సాయంత్రం పేరంటాళ్ళంతా వస్తున్నారు. అమ్మాయి గారూ, కొత్తకోడలుగారూ శెనగలు అరటిపళ్ళు వాయినాలు యిస్తున్నారు కాని నిమిషానికోసారి చిన్నమ్మాయి దృష్టి పెరటుమీదే ఉండటం లచ్చి కనిపెట్టింది అది పెరట్లో ఏదో పనిలో ఉంది ఇంతలో బాత్ రూమ్ గోడవార చప్పుడయింది లచ్చి వెళ్ళింది.

'లలితా' జాన్‌గాడు పిలుస్తున్నాడు.

'ఉష్' అంది లచ్చి. దానిధైర్యానికి దానికే ఆశ్చర్యమేసింది.

'ఇంద'అంటూ కాయితంఉండ విసిరాడు. తరవాత మళ్ళీ లలితా అంటూ 'గోడపై కెగబాకసాగాడు. లచ్చి నీళ్లకుండీ గోడఎక్కి చూసింది. అంతే జాన్ పారిపోయాడు. నవ్వుకుంటూ గోడదిగిన లచ్చి కొయ్యబారిపోయింది ఎదురుగుండా పెద్దమ్మగారు నిల్చున్నారు. వణికిపోయింది లచ్చి. దగ్గరగావచ్చి 'ఎన్నాళ్ళయి సాగుతూంది వ్యవహారం' నిప్పులు కురిపించింది ఆవిడ.

'సిగ్గులేదే నీకు నిక్షేపంలాంటి మొగుడూ, పండంటి పిల్లడూ ఉన్న నీకు యిదేంబుద్ధులే పో అవతలకి' ఆవిడ కేకలకి అందరూ పెరట్లోకి వచ్చారు. ఆవిడవిషయానికి మరిన్ని రంగులుపూసి చెప్పసాగింది. అమ్మలక్కలు తలో విధంగా అనుకున్నారు.

లచ్చికి మాటరాలేదు, ఏమీ తోచలేదు' అంతా అనేకవిధాల చెప్పుకుంటూ వెళ్ళిపోయారు. ఏమి చెయ్యాలో తోచని లచ్చి దృష్టి విసరిన కాయితంఉండ పైకిపోయింది. అదితీసి చీరకొంగున ముడేసుకొంది, ఇంటిదారి పట్టింది.

కొడుకునెత్తుకొన్న లచ్చికి రంగడు విసురుగా రావటం కనిపించింది. రావటంతోనే లచ్చిని చావబాదాడు రంగడు. చుట్టుపక్కల గుడిసెలవారంతా విషయంవిని నోళ్లు వెళ్ల పెట్టారు.

రాత్రయింది రంగడు మంచంమీంచి లేవలేదు. లచ్చి రోదిస్తూంది. లచ్చి నాయనమ్మ తిట్టిపోసింది.

లచ్చి మనసు కలతపడింది. లోకం ఎంత చిత్రమయింది. కంటితో చూసిందే నమ్ముతారు ఇప్పుడు నేను నిజంచెప్పినా నమ్మరు. పోనీ అమ్మాయిగారికి ఆ జాన్‌గాడు రాసింది చూపిద్దామనుకొన్నా అందులో ఆవిడ విషయంకూడని కింవటిసారి రంగంన్నమామ చెప్పనే చెప్పాడు. అయినా పోనీ ఉన్నదంతా రంగన్న మావకి చెప్తెనో అనుకుని లేచింది లచ్చి.

'మావా' లచ్చి పిలుపుకి రంగడు కదిలాడు- మావా నామాట నమ్ము నాకేం తెలీదు. చిన్నమ్మాయిగారికి ఆ జాన్‌గాడు రాసిన ఉత్తరం నాకు అనుమానం వేసి, తీసుకోటానికే గోడ ఎక్కాను, అంటూ అంతా చెప్పేసింది. కొంగునవున్న కాయితంతీసి యిచ్చింది. అది కూడపలికి, చదవసాగాడు రంగడు. అంతా చదివిన రంగడు 'ఎంతపని జరిగిందేలచ్చీ' అంటూ లేచాడు. "ఉండు ఆయమ్మపని నేను పడతాను." అంటూ లేవబోయాడు.

'ఒద్దు మావా. ఇది అందరికీ తెలిస్తే ఆ అమ్మాయికి పెళ్లి కాదు. ఒద్దు.' అంటూ వారించింది లచ్చి.

లోకం దృష్టిలోలచ్చిచెడ్డది. మంచిది కాదు. కాని అమ్మాయిగారి దృష్టిలో రంగడి మనసులో లచ్చి దేవత. ఈ విషయం తెలియని జాన్ మరి ఆ యింటిజోలికే వెళ్ళలేదు.

పనిమనిషి లచ్చి నిజంగా దేవతే !

—